# లక్ష్యం మేరకు మరుగుదొడ్ల నిర్మాణం: ఎమ్మెల్యే

**గాజువాక, న్యూస్‌టుడే:** బహిరంగ మల మూత్ర విసర్జన రహిత గాజువాకకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం జోనల్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు, జన్మ భూమి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఏడాది క్రితం 46 చోట్ల బహిరంగ మలవిసర్జన పాయింట్లు ఉండేవాని, దీన్ని 12 స్థాయికి తీసుకువచ్చారని, నూరుశాతం లక్ష్యం సాధించాలని సూచించారు. అవసరమైన చోట్ల మరిన్ని సులభ్ కాంప్లెక్సులు నిర్మించాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. అసంపూర్తి రహదారులు, సామాజిక భవనాల పనుల తీరుతెన్నులపై జెడ్సీ బీవీరమణ, ఇ.ఇ. శివప్రసాద్‌రాజులను అడిగితెలుసుకున్నారు. జీవీఎంసీ సాధరణ నిధులతో



పెండింగ్ పనులపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే పల్లా

చేపట్టిన పనులను అధికారుల వివరించారు. పలువురు మాజీ కార్పొరేటర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.